క్లుప్తంగా

నేడు ఇఫ్తార్ విందు

దాచేపల్లి : రంజాన్ మాసం సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని మసీద్‌లో వైఎస్సార్ సీపీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని ఆ పార్టీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ బుధవారం తెలిపారు. నగర పంచాయతీలోని మసీద్‌లలో ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందులో స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరౌతారని, ఇఫ్తార్ విందులో ప్రతి ఒక్కరు పాల్గొన్నాలని ఆయన కోరారు.

చలివేంద్రం ఏర్పాటు

కారెంపూడి: స్థానిక వీరుల గుడి వద్ద బస్సులు ఆగే ప్రదేశంలో ఎరువులు, పురుగుమందులు, విత్తన వ్యాపారులు బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కారెంపూడి సీఐ దార్ల జయ కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యాపార సంఘాల ప్రతినిధులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, తుమ్మేపల్లి నాగేశ్వరరావు, చీతిరాల వెంకట కోటేశ్వరరావు, గజవెల్లి రామారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

దాచేపల్లి : మండలంలోని పొందుగల గ్రామంలో నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకులను బుధవారం అందజేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ షేక్ ఇమామ్‌వలి ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ముస్లింలు పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ రోజున నిరుపేదలు ఆకలితో ఇబ్బంది పడకుండా ఉండేందుకు నిత్యావసర సరుకులు అందించామని, నిరుపేదల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఉపసర్పంచ్ ఇమామ్‌వలి చెప్పారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుకు వినతి

గురజాల : బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆర్డీఓ కె అద్దెయ్యకు వినతిపత్రం అందించారు. నగర పంచాయతీ పరిధిలోని డివైడర్స్‌పై విగ్రహం ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని దళిత సంఘాల నాయకులు కోరారు. అదే విధంగా నగర పంచాయతీ కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతకాయల దానయ్య, కత్తి ప్రసంగి, తదితరులున్నారు.

సర్వేయర్‌గా వెంకటేశ్వర్లు నియామకం

మాచర్ల రూరల్: మాచర్ల మండల సర్వేయర్‌గా గుర్రపుసాల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ జి రమేష్ కుమార్‌కు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈయన పురపాలక సంఘ సర్వేయర్‌గా ఉంటూ మండల ఇన్‌చార్జి సర్వేయర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. జగనన్న రీ సర్వే, హై వే పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు తమ వంతు సర్వేనిర్వహించటమే కాకుండా మండల రెవెన్యూ భూముల సర్వేకు ప్రజలకు అందుబాటులో ఉండి నిర్ణీత సమయంలో సేవలందిస్తామన్నారు.

రాష్ట్ర స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు

దాచేపల్లి : శ్రీ వీర్ల అంకమ్మతల్లి కొలుపుల తిరునాళ్ల సందర్భంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జతపళ్లు, పాల పళ్లు, జూనియర్స్ విభాగం, సేద్యం, ఆరు పళ్లు, నాలుగుపళ్ల విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయని, ఆసక్తి కలిగిన రైతులు రూ. 500 డిపాజిట్‌తో పేర్లు నమోదు చేసుకోవాలని వారు చెప్పారు. పూర్తి వివరాలకు : 8121971738 నంబర్‌ను సంప్రదించాలని కమిటీ సభ్యులు కోరారు.

అల్లుడు కనిపించడం లేదని మామ ఫిర్యాదు

నగరంపాలెం: ఇంటి నుంచి వెళ్లిన అల్లుడు కనిపించడం లేదని మామ బుధవారం అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పిడుగురాళ్లకు చెందిన తిరుపతి శ్రీనివాసరావు (40) అలియాస్ శ్రీను బేల్దారి పనులకు వెళ్లేవాడు. ఈనెల 11న శారదా కాలనీలో ఉంటున్న మామ కొండయ్యను చూసేందుకు వచ్చాడు. అనంతరం ఊరెళ్తానని చెప్పి ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్లాడు. అప్పట్నుంచి సొంతూరుకి గానీ, శారదా కాలనీలోని ఇంటికి గానీ రాలేదు. అల్లుడికి మూర్ఛలున్నాయని మావ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అతని ఆచూకీ తెలిసిన వారు : 8688831342, 9705643699 నంబర్లలో సంప్రదించాలని అరండల్‌పేట పోలీసులు తెలిపారు.

గంగిరెడ్డిపాలెంలో చోరీ

మాచవరం: మండలంలోని గంగిరెడ్డిపాలెంలో పట్టపగలు చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అచ్చాల హనుమంతరావు ఉదయాన్నే ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లాడు. తిరిగి రాగా, ఇంటి తాళం, తలుపులు పగలగొట్టి ఉండడాన్ని గమనించారు. బీరువా తాళాలు పగలగొట్టి, అందులో ఉన్న రూ.లక్ష ముప్పై వేలు నగదు, రూ.లక్ష విలువ చేసే బంగారు నగలు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కోటయ్య తెలిపారు.

ఆశాజనకంగా రబీ సీజన్

- నాడు కరువు భూమి–నేడు అన్నపూర్ణ దేవి
- పల్నాడులో 19,076 హెక్టార్లు వరి సాగు



వరికోత మిషన్‌తో కోత కోయిస్తున్న రైతులు



కూలీలతో ధాన్యంను బస్తాల్లోకి ఎత్తించిన రైతులు

గురజాల : పల్నాడు ప్రాంతంలో గతంలో ఎటు చూసినా బీడు భూములు దర్శనమిచ్చేవి..కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా వ్యతిరేకంగా కనిపిస్తోంది. పచ్చని పంట పొలాలతో రైతులు పొలాల్లో బీజీగా ఉంటున్నారు. గతంలో ఒక్క పంట వేయడానికి కూడా రైతులు ఆలోచించేవారు ...కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతుల సంక్షేమం కోసం వ్యవసాయంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి రైతే రాజు అనే విధంగా పాలన అందిస్తున్నారు. గతంలో ఒక్క పంట సాగు చేయడానికి కాలువల్లో నీరు లేక వరి పంట ఎండిపోయి దర్శనమిచ్చేవి. కానీ నేడు మాత్రం రెండు పంటల్లో కూడా వరి సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారంటే దానిని బట్టి అర్థమవుతుంది ఈ ప్రభుత్వం రైతులకు ఎంత అనుకూలంగా ఉందోనని . ప్రకృతి సాకారంతో కాలువల్లో సమృద్ధిగా నీరు ఉండడంతో రబీలో కూడా వరి పంట సాగుకు ఆసక్తి చూపారు. గత ప్రభుత్వ హాయాంలో కేవలం బోర్లు కింద మాత్రమే వరి పంటను సాగుచేసేవారు . కానీ నేడు రెండు పంటలు పండించే పరిస్థితులకు రైతులు అభివృద్ధి చెందారంటే కేవలం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వల్లనే ప్రత్యేకించి రైతుల సంక్షేమానికి చేస్తున్న కృషితో పల్నాడు ప్రాంతం అంతా సస్యశ్యామలంగా దర్శనిమిస్తుంది. ఈ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు రైతుల సంక్షేమానికి కృషిచేస్తున్నారు. ఒక వైపు ఆశాజనకంగా దిగుబడి..మరోక వైపు మద్దతు ధరలతో అన్నదాతలు ఆనందోత్సవాల్లో ఉన్నారు.

పల్నాడులో సాగు ఇలా.....

పల్నాడు జిల్లాలో వరిసాగు అధిక ప్రాధాన్యత నిస్తారు. పల్నాడు ప్రాంతంలో గతంతో పోల్చితే ఈ ఏడాది వరి సాగు విస్తీర్ణం పెరిగిందనే చెప్పవచ్చు. రబీ సీజన్‌లో మాచర్ల సబ్ డివిజన్ - 4162 హెక్టార్లు, పిడుగురాళ్ల-8492 హెక్టార్లు, వినుకొండ-1719 హెక్టార్లు, నరసరావుపేట - 2056 హెక్టార్లు, క్రోసూర్ - 2177 హెక్టార్లు, సత్తెనపల్లి-458 హెక్టార్లు, మంగళగిరి సబ్ డివిజన్‌లో కేవలం అమరావతి మండలం మాత్రం 12 హెక్టార్లు సాగు చేసినట్లు వ్యవసాయధికారులు వెల్లడించారు.

కోతలు ముమ్మరం...

పల్నాడు జిల్లా వ్యాప్తంగా కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. రబీ సీజన్‌లో పల్నాడు జిల్లాల 19076 హెక్టార్లు సాగు చేయడం జరిగింది. ఇప్పటికి సుమారుగా పల్నాడు జిల్లాలో 25 శాతం వరకు కోతలు కోసి ధాన్యాన్ని పంట పోలాల నుంచి ఇళ్ల వద్దకు చేర్చారు. వరి కోతలకు కూలీల రేట్లు ఆకాశాన్నంటుతుండడంతో కూలీల కొరత కారణంగా రైతులు యంత్రాలతో కోతలు కోయించేందుకు మక్కువ చూపుతున్నారు. తక్కువ ఖర్చుతో గంటల వ్యవధిలో ప్రక్రియ పూర్తివుతుందని , ధాన్యం సైతం ఇంటికి చేరతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

30 శాతం కోతలు పూర్తి



జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో 30 శాతంకు పైగా వరి కోతలు పూర్తయ్యాయి. ఈ వారంలో వరి కోతలు ఊపందుకుంటాయి. రైతులకు మద్దతు ధర కూడా ప్రభుత్వం ప్రకటించింది. రైతులు ఖరీఫ్, రబీ సాగుల్లో వరి పంటకు ఆసక్తి చూపుతున్నారు. రైతులు వ్యవసాయాధికారుల సూచలను తీసుకుని మంచి దిగుబడులు సాధించాలి.

– వి జగదీశ్వరరెడ్డి, మాచర్ల ఏడిఏ,

ముస్లింలకు అండగా నిలిచిన ఘనత సీఎం జగన్‌దే

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



ఇఫ్తార్ విందులో ముస్లింలకు వడ్డిస్తున్న ప్రభుత్వ విప్ పిఆర్కే

మాచర్ల: రాష్ట్రంలో ప్రతి ముస్లిం కుటుంబానికి అండగా నిలిచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి విశేష కృషి జరుగుతుందని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి 29వ వార్డులోన మజీద్ ఎ అజామ షాహిలో మైనార్టీ నాయకులు, అల్లావుద్దీన్, నసీమాజానీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గం ప్రతి ముస్లిం అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ పీఆర్కే చెప్పారు. అంతకు ముందు ముస్లిం పెద్దలుతో కలిసి దువా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ జలీల్, కౌన్సిలర్ షేక్ కరిముల్లా, షేక్ మస్తాన్, షేక్ దస్తగిరి, మైనార్టీ నాయకులు ట్రాక్టర్ కరిముల్లా, సీలింగ్ బాషా, రహమాన్, వైఎస్సార్‌సిపి నాయకులు నల్ల వెంకటరెడ్డి, నట్టువ రాధాకృష్ణ, పలువురు పాల్గొన్నారు.

మాచర్ల: మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని మూడు జిల్లాల వైఎస్సార్ సీపీ యువజన విభాగం కన్వీనర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 26వ వార్డులో రహమానియా మసీదులో మైనార్టీ నాయకులు షేక్ సీలింగ్ బాషా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ జలీల్, కౌన్సిలర్లు షేక్ దస్తగిరి, షేక్ మస్తాన్, షేక్ కరిముల్లా, సుభానితో పాటు మైనార్టీ నేతలు షేక్ బాజి, సుభాని, అల్లావుద్దీన్ తదితరులున్నారు.

మాచవరం: ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తురకపాలెంలో మసీద్‌లో చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉపవాస దీక్ష చేపడుతున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు

మాచర్ల రూరల్: వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం చలివేంద్రాలను ఏర్పాటు చేసిందని డిప్యూటీ తహసీల్దార్ బత్తుల వాణి తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు రెవెన్యూ శాఖ నేతృత్వంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐలు నిమ్మల శ్రీనివాసరావు, ఫణీంద్ర, సీనియర్ అసిస్టెంట్ మస్తాన్‌వలి, టైపిస్టు వి నాగవల్లి తదితరులున్నారు.

భవిత పాఠశాలకు స్పీచ్ ట్రైనర్ వితరణ

గురజాల : మానసిక వికలాంగుల కేంద్రం (భవిత)నకు విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు స్పీచ్ ట్రైనర్‌ను వితరణ చేసినట్లు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీ తెలిపారు. గురజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని ప్రస్తుత గుంటూరు జిల్లా ఎ.పి.సి విజయలక్ష్మీ రూ.20,000లు నగదును స్పీచ్ ట్రైనర్ కొనుగోలుకు వితరణ అందించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులున్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

మాచర్ల: పట్టణంలో నూతనంగా ఆర్టీసి డిపోలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పడింది. బుధవారం నూతన కమిటీ అధ్యక్షుడు ఆర్ఎంఆర్ నాయక్, కార్యదర్శి జె శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, డిప్యూటీ సెక్రెటరీ కెఎస్ఆర్, కోశాధికారి రాజారావుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ జనరల్ సెక్రెటరీ ఎవి రావు కలిసి డిఎంతో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలు చర్చించారు. ఆర్టీసిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా డిఎంని కోరారు. అనంతరం గ్యారేజిని సందర్శించి ఉద్యోగస్తుల సమస్యలపై చర్చించారు.

పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయండి



విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

మాచర్ల రూరల్: పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందించాలన్న లక్ష్యంతో నాడు నేడు ద్వారా ప్రభుత్వ బడుల ఆధునీకరణలో విద్యాశాఖాధికారులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విద్యాశాఖాధికారుల కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడారు. రెండవ విడతలో ఎంపికైన పల్నాడు ప్రాంతంలోని పాఠశాలలకు నిధులు మంజూరు చేశామని, వీటిలో భాగంగా మాచర్ల మండలంలో రెండవ విడత నాడు నేడు ద్వారా రూ. 16 కోట్ల నిధులు విడుదల చేశామని, వీటి ద్వారా 39 పాఠశాలల ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. జూన్ 15వ తేదీలోపు ఆయా పాఠశాలల్లో పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నూతన సొగసులతో కూడిన ఆహ్లాదకరమైన పాఠశాలలకు ఆహ్వానం పలకాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓలు వేముల నాగయ్య, అల్లి సురేష్, వెంకటేశ్వర్లు, ఎంపీడీఓలు కోటేశ్వరరావు, ప్రసాద్, ఎఈలు సురేంద్ర, బాబునాయక్, హెచ్ఎంలు ఐవి నాగమణి, సుల్తానా బేగం, గాదె కిరీటిరెడ్డి, షేక్ సైదా తదితరులున్నారు.

జగనన్న నువ్వే మా భవిష్యత్తు



దుర్గిలో జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గోపాల్, నాయకులు



ఒప్పిచర్ల గ్రామంలో..



1వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్, వార్డు నాయకులు

పిడుగురాళ్ల: భావితరాలకు ఆదర్శం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పలువురు అన్నారు. పట్టణంలోని 33 వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్, మా భవిష్యత్ నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే తరాలకు సైతం ఆదర్శంగా తీసుకునే విధంగా సంక్షేమ, అభివృద్ధి చేసి చూపిస్తున్నారన్నారు. పట్టణంలోని 1వ వార్డులో వార్డు కౌన్సిలర్ నంధ్యాల బాబు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా 26వ వార్డులో కౌన్సిలర్ అన్నెం పద్మావతి బంగారురెడ్డి, 22వ వార్డు సురేంద్ర, 9వ వార్డు మాదాల కిరణ్‌కుమార్ పలువురు కౌన్సిలర్లు అయా వార్డులో కార్యక్రమాన్ని నిర్వహించి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్టర్‌ను అంటించారు. కార్యక్రమంలో అయా వార్డు కౌన్సిలర్లు, వార్డు నాయకులు, గృహ సారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల ఎస్సీ కాలనీలో, పెదకొదమగుండ్ల శివారు బహ్మనాయుడు కాలనీలలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని గ్రామ సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, గృహసారథులు బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. కాలనీలలో ప్రతి ఇంటికి వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధి సంతృప్తిని కలిగించిందా లేదా అనే దానిపై ప్రజలను ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వం బాగా పనిచేస్తుందన్న వారు తమ గోడలపై జగనన్న నువ్వే మా భవిష్యత్తు స్టిక్కర్లను అంటించుకున్నారు. నాలుగేళ్లకుపైగా ప్రతి నెల పింఛన్లతో పాటు అందిస్తున్న మిగతా సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా జగనన్న చూశాడని పిల్లల చదువు దగ్గర నుంచి ఏదో ఒక విధంగా మా కుటుంబాలకు ఆర్థిక చేయూత నేరుగా అందించారని సంతోషం వ్యక్తం చేశారు. బ్రహ్మనాయుడు కాలనీలో కూరపాటి బాలరాజు, ఒప్పిచర్లలో జి ఎలీషా తదితరులు కార్యక్రమాల నిర్వహణలో పాల్గొన్నారు.

దుర్గి: నాటి ప్రతిపక్ష నేతగా ఓదార్పు యాత్ర సందర్భంగా పేద ప్రజల కష్టాలను కళ్లారా చూసిన సీఎం జగన్ ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని దుర్గి మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్ అన్నారు. బుధవారం దుర్గిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. నయవంచన, విషప్రచారం, అసత్య ఆరోపణలతో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రజలను మభ్యపెడుతున్నాడని విమర్శించారు. సీఎం జగన్ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి మరలా సీఎంగా కొనసాగుతారన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో ఐదవ సారి గెలిచి రికార్డు సృష్టిస్తారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కటకం చిన్న వెంకటయ్య, సర్పంచి చాట్ల శాంత రమేష్, ఎంపీటీసి కటకం గోపాల్, సచవాలయం కన్వీనర్లు తోటకూర వెంకటేశ్వర్లు, ఎకటీల శ్రీను, జంగా కొండలు, చెన్నుపాటి సీతారామయ్య, బత్తుల శ్రీనివాసరావు, చింతా నరసింహారావు, ఎల్లయ్య, మణికంఠ, పలువురు నాయకులు, గృహ సారధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

చల్లని దీవెనలతో అందరు బాగుండాలి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



జానపాడు గ్రామంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్లరూరల్: మీ అందరి ప్రార్ధనలు సఫలం కావాలి, దేవుని చల్లని ఆశీస్సులతో అందరు బాగుండాలని గురజాల శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని జానపాడు గ్రామంలో జామియా మసీదులో రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కోతారు నరసింహారావు ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందును బుధవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరిపై అల్లా కటాక్షం ఉండాలన్నారు. మైనార్టీల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. జానపాడుకు శాశ్వత పరిష్కారం వైఎస్సార్ సీపీ చేస్తుందన్నారు. రూ. 52 కోట్ల కేంద్ర నిధులతో బ్రిడ్జిని చేపడుతున్నామని, రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాల్లో 6 బ్రిడ్జిలు కేటాయిస్తే అందులో గురజాల నియోజకవర్గానికి ఒక బ్రిడ్జిని తీసుకొని వచ్చామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, గురజాల నియోజకవర్గ సీనియర్‌నాయకులు ఉన్నం నరసింహారావు, డాక్టర్ ఉన్నం నాగమల్లిఖార్జునరావు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మోర్జంపాడు ఖాశీం, మస్తాన్‌వలి, గ్రామ ఇన్‌చార్జి బండ్ల రామారావు, షేక్ జమాల్, ఐరా, అల్లాభక్షు, ఉన్నం శ్రీనివాసరావు, జగన్, రంజాన్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కాసు

పిడుగురాళ్లరూరల్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. తుమ్మలచెరువులో మసీదులో షేక్ మహ్మద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి, సర్పంచ్ బైరపోగు కుమారి ఏలయ్య, ఉప సర్పంచ్ రాగిడి రాజారావు, ఎంపీటీసీ షేక్ హస్సాన్, మాజీ సర్పంచ్ ముత్యం ఉమామహేశ్వరరెడ్డి, కత్తెరపు రంగారెడ్డి, గున్నం రెడ్డి రమాణారెడ్డి, షేక్ బుడే, హుస్సేన్, హాస్సన్, బుడే పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ జంగా



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

దాచేపల్లి : మండలంలోని గామాలపాడులో ఉన్న మహ్మదీయ మసీద్ బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముస్తాఫా మౌలానా, ఫరుక్ మౌలానా, రఫీ మౌలానాలతో కలిసి ఎమ్మెల్సీ జంగా ప్రత్యేక నమాజ్ చేశారు. ఉపవాస దీక్ష ముగిసిన తరువాత ఇచ్చిన ఇఫ్తార్‌లో ఎమ్మెల్సీ జంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగా సురేష్, ఎంపీటీసీ షేక్ ఆదాం సాహెబ్, కౌన్సిలర్ షేక్ షరిఫ్, మాజీ ఎంపీపీ అంబటి శేషగిరిరావు, మాజీ సర్పంచ్ మాశెట్టి పుల్లారావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ బుగ్గల జానీ, నాయకులు షేక్ మహ్మద్‌జానీ, షేక్ వలి, మందా బెంజిమెన్, మందా ఏసోబు, గరికపాటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వ్యాపారస్తులు సహకరించాలి

పట్టణ సీఐ ఆంజనేయులు



వ్యాపార యజమానులతో మాట్లాడుతున్న పట్టణ సీఐ ఆంజనేయులు

పిడుగురాళ్ల: ట్రాఫిక్ సమస్యను అదిగమించేందుకు వ్యాపారస్తులు సహకరించాలని పట్టణ సీఐ ఆంజనేయులు కోరారు. పట్టణంలో షాపు యజమానులు, చిరు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని భారీ వాహనాల వల్ల ఇబ్బందిగా ఉంటుందని గుర్తించి రాత్రి 11 గంటల నుంచి ఉదయం 8 గంటల లోపు షాపుల యజమానులు వాహనాల ద్వారా సరుకులను దింపుకోవాలని సూచించారు. అదేవిధంగా షాపుల ముందు బైక్ పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మే నెల నుంచి పిడుగురాళ్ల పట్టణంలోని భారీ వాహనాలు రాకుండా హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు ఖలీల్ దాబా నుంచి పిల్లుట్ల రోడ్డు పోలీస్ స్టేషన్ మీదుగా గుంటూరు, ఒంగులు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు రబ్బానీ, పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు



ఉత్తమ ఫలితాలు సాధించిన డిగ్రీ విద్యార్థులను సత్కరిస్తున్న , మార్కొండారెడ్డి, అధ్యాపకులు

మాచర్ల: ఆచార్య నాగార్జున యూనివర్శిటీ డిగ్రీ పరీక్ష ఫలితాల్లో చక్రధర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేయడం అభినందనీయమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. బుధవారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ మరిన్ని ఉత్తమ ఫలితాలను తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మహేశ్వరరెడ్డి ఉన్నారు. అధ్యాపకులు జి వెంకటేష్, నవీన్‌రెడ్డి, గురవయ్య, జ్యోతి తదితరులున్నారు.

సంక్షేమానికి జగన్.. సంక్షోభానికి చంద్రబాబు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సంక్షేమ బావుట బుక్‌లేట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్లరూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు సంక్షేమ పాలనతో ఆనందంగా ఉంటే, చంద్రబాబు పాలనలో సంక్షోభంతో ప్రజలు అల్లాడిపోయారని గురజాల శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కరపాలపాడు గ్రామ సచివాలయ పరిధిలో 3వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వానికి హాజరైన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి, ప్రజా సమస్యలను అడిగి తెలుసకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలతో పేదల స్థితిగతులను మార్చిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని స్పష్టం చేశారు. కులమతాలకు అతీతంగా నేరుగా పేదవారికి న్యాయం జరగాలనే తపనతో విప్లవాత్మకమైన పథకాలతో శ్రీ కారం చుట్టారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వర్షాలు పుష్కలంగా కురిసి పాడిపంటల సంవృద్ధిగా ఉన్నాయని తెలియజేస్తున్నారన్నారు. అదే చంద్రబాబు వస్తే కరువు కాటకాలతో ఎడారిగా మారి ప్రజలు అలమటిస్తారన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం సుపరిపాలన అందిస్తుంటే ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్‌చల్లా పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ చల్లా శివారెడ్డి, గద్దం వలి, మాజీ జెడ్పిటీసీ వీరభద్రునిరామిరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి, వైఎస్ ఎంపీపీలు గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, సాతులూరి బాబు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చింతా సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు సత్తార్‌సీతరామిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు నంబూరి పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ గండికోట కోటేశ్వరరావు, పల్నాడు యువజన విభాగ పల్నాడు ప్రధాన కార్యదర్శి ఇల్లూరి వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ అన్నబోతుల గురవారెడ్డి, ముడేల శ్రీనివాస్‌రెడ్డి, ముడేల సుబ్బారెడ్డి, మద్దసాని రమణారెడ్డి, మండల సచివాలయ కన్వినర్ భూమిరెడ్డి యల్లారెడ్డి, గ్రామ కన్వినర్ అబ్దుల్లా, బుర్రి వెంగళరెడ్డి, పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

దుర్గి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని లయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహ బాబు తెలిపారు. దేవాదాయ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, కమిటీ సభ్యులు, పర్యవేక్షణలో లెక్కింపు కొనసాగుచున్నది.